అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 163. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.11.03.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## మాజీసీఎం కుమారుడి నివాసంలో ఈడీ సోదాలు..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత భూపేశ్ బగేల్ తనయుడు చైతన్య బగేల్ నివాసంలో ఈడీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. మద్యం కుంభకోణంలో పెద్దమొత్తంలో డబ్బు చేతులు మారిన వ్యవహారంలో హస్తం ఉన్నట్లు చైతన్య ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో భిలాయ్‌లోని ఆయన నివాసంతోపాటు రాష్ట్రంలోని 14 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. పలువురు వ్యక్తుల ఇండ్లలో సోదాలు చేస్తున్నారు. ఆర్థిక అవకతవకలు, మనీలాండరింగ్‌కు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. మద్యం కుంభకోణం ద్వారా రాష్ట్ర ఖజానాకు భారీగా నష్టం పాటిల్లిందని, మద్యం సిండికేట్‌కు రూ.21 వేల కోట్లకు పైగా లాభం చేకూరిందని దర్యాప్తు సంస్థ ఆరోపిస్తున్నది. ఈ వ్యవహారంపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నది. ఇందులో భాగంగానే చైతన్య బగత్ నివాసంలో అధికారులు సోదాలు చేస్తున్నారు. కాగా, బఘేల్ ఇంటి వద్దకు కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తున్నారు.

## అమెరికా అధ్యక్ష భవనం వద్ద కాల్పుల కలకలం..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ సమీపంలో కలకలం నెలకొంది. ఓ అనుమానితుడిపై అమెరికా సీక్రెట్ సర్వీసెస్ సంస్థ కాల్పులు జరిపింది. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ఇండియానా నుంచి వాషింగ్‌టన్ వచ్చిన ఓ వ్యక్తి కదలికలను స్థానికులు గుర్తించారు. అతను వైట్ హౌస్ సమీపంలో ఉన్నట్లు సీక్రెట్ సర్వీసెస్ సంస్థకు సమాచారం అందించారు. దీంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. అధ్యక్ష భవనానికి కొంత దూరంలో పార్క్ చేసిన ఓ వాహనాన్ని గుర్తించారు. సమీపంలో ఓ వ్యక్తి నడిచి వెళ్తుండగా అతని వద్దకు చేరుకునేందుకు ప్రయత్నించారు. అధికారులు రావడాన్ని గమనించిన అతడు వెంటనే తన వద్ద ఉన్న తుపాకీతో కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు.దీంతో సీక్రెట్ సర్వీసెస్ సంస్థ సిబ్బంది కూడా అనుమానితుడిపై కాల్పులు జరిపారు. ఆ సమయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంపు ఫ్లోరిడాలో ఉన్నారు. కాల్పులు జరపడంతో అనుమానితుడు గాయపడినట్లు అధికారులు తెలిపారు.

# ఇది రేవంత్‌రెడ్డి తెచ్చిన కరువు

జనగామ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ప్రకృతి తెచ్చిన కరువు కాదని, ఇది ముమ్మాటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చిన కరువేనని బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్‌చారితో కలిసి హరీశ్‌రావు మాట్లాడారు. రాష్ట్రంలో పాలన చేతకాక సీఎం ప్రతిపక్షాలపై, ప్రకృతిపై నిందలు వేస్తున్నారని విమర్శించారు. కొద్ది రోజుల కిందట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎండలతో ఎండుతున్న పంటలను చూసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీశ్‌రావు నవ్వుకుంటున్నారని అనడం అవివేకమన్నారు. తమ పదేండ్ల పాలనలో కూడా ఎండలు అధికంగానే ఉన్నాయన్నారు. కానీ, ఏ ఒక్క ఎకరం కూడా ఎండిపోలేదని తెలిపారు. మే నెల ఎండల్లో కూడా చెరువులు, కుంటలు, వాగుల్లో కూడా నీరు ఉండేవని అన్నారు. రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు నింపడం చేతగాక ప్రతిపక్షాలపై నెట్టేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ వైఫల్యం వల్లనే వరంగల్ జిల్లాలో లక్ష ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. వెంటనే దేవాదుల ఫేజ్-3 మోటార్లను ప్రారంభించి పంట పొలాలకు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. దేవాదుల ఓఅండ్ఎం కాంట్రాక్టర్‌కు రూ.7000 కోట్లు బిల్లులు చెల్లించకపోవడం వల్ల 33 రోజులు పంపుల మోటర్లు ఆన్ చేయలేదని అన్నారు. 33 రోజులు దేవాదుల పంపుల మోటార్లు ఆన్ చేసి ఉంటే రిజర్వాయర్లు నిండేవని, పొలాలకు నీళ్లు వచ్చేవని తెలిపారు. నీళ్లు ఇవ్వొద్దని మోటార్లకు అడ్డంగా హరీశ్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు నిలుచున్నారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిది 20- 20 మ్యాచ్ అని అన్నారు. ఫైనాన్స్‌లో బిల్లులు ఇవ్వాలంటే 20శాతం కమీషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో భూములకు క్లియరెన్స్ ఇవ్వాలంటే 20శాతం కమీషన్, మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌లో అపార్ట్‌మెంట్‌లకు, గేటెడ్ కమ్యూనిటీలకు పర్మిషన్



ఇవ్వాలంటే 20శాతం కమీషన్ ఇవ్వాల్సిందేనని ఆరోపించారు. ఈసారి ప్రకృతి కనికరించిందని, పోయినసారి కంటే వర్షాలు సమృద్ధిగా పడ్డాయని అన్నారు. వేలాది టీఎంసీల నీళ్లు గోదావరిలో కలిశాయన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు చుక్క చుక్కను ఒడిసి పట్టేవారని తెలిపారు. సకాలంలో ఓ అండ్ ఎం పనులు పూర్తిచేసుకుని ఎండాకాలం కోసం నీళ్లు సిద్ధం చేసుకోవాల్సిందని, కానీ అలా జరగలేదన్నారు. కృష్ణానదిలో రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడు నీళ్లు దోచుకుంటుంటే కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయలేదని, ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మౌనంగా ఉన్నారని ఆరోపించారు. వెంటనే దేవాదుల ఫేజ్ 3 మోటార్లను ప్రారంభించి పంట పొలాలకు నీళ్లు అందించాలని, పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కులదురహంకార హత్యలపై కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: తెలంగాణలోని నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన ప్రణరు కుల దురహంకార హత్యపై నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ అన్నారు. సోమవారంనాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రణరు, అమృత 2018లో కులాంతర వివాహం చేసుకున్నారని అన్నారు. అయితే అమృత తండ్రి మారుతీ రావు కుల మదంతో రూ.కోటి సుపారీ ఇచ్చి ప్రణరును దారుణంగా హత్య చేయించారని గుర్తు చేశారు. తెలంగాణ సమాజం ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిందనీ, దోషులను కఠినంగా శిక్షించాలని ప్రజా ఉద్యమం నడిచిందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం తన వంతు కృషి చేసిందనీ, దేశవ్యాప్తంగా మద్దతు కూడగట్టిందని చెప్పారు. హత్య చేయించిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేరుకున్నారనీ, మిగిలిన ఏడుగురిలో రెండో ముద్దాయికి మరణ శిక్ష, మిగిలిన ఆరుగురికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ నల్గొండ జిల్లాకోర్టు గొప్ప తీర్పునిచ్చిందన్నారు. పోలీసు అధికారులు దర్యాప్తులో సానుకూలంగా వ్యవహరించారనీ, వారికి ఏఐఏడబ్ల్యూయూ అభినందనలు తెలుపుతున్నదని చెప్పారు. దేశంలో వందల కుల దురహంకార హత్యలు జరుగుతున్నాయనీ, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మరింతగా పెరిగాయని అన్నారు. ప్రభుత్వాలు దోషులకు అండగా ఉంటున్నాయనీ, ఈ నేపథ్యంలో వచ్చిన ఈ తీర్పు ఎంతో గొప్పదని చెప్పారు. శిక్షలే కాకుండా వీటికి పాల్పడేవారి ఆస్తులను జప్తు చేసి బాధితులకు ఇస్తేనే,



కులమదంతో ఉన్నవారికి భయం వస్తుందని అన్నారు. అలా అయితే బాధితులు ధైర్యంగా పోరాడుతారని వ్యవసాయ కార్మిక సంఘం భావిస్తోందని వివరించారు. కుల దురాగతాలపై దేశవ్యాప్తంగా పోరాటాలకు కోరుతున్నామన్నారు. అందుకు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనీ, హిందూత్వ మనువాదాన్ని ఓడించాలని సూచించారు.

# అసెంబ్లీ హుందాతనాన్ని పెంచేలా ఏర్పాట్లుండాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి సభ హుందాతనాన్ని పెంచేలా ఏర్పాట్లు చేయాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో సోమవారం శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్‌లో ముందస్తు సమావేశం నిర్వహించారు. సమావేశంలో స్పీకర్‌తో పాటు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఫైనాన్స్) -రామకృష్ణారావు, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేశ్ భగవత్, డీజీ(ఫైర్) నాగిరెడ్డి, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనర్లు సివి ఆనంద్, సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజీ కార్తికేయ, అసెంబ్లీ చీఫ్ మార్షల్ కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. గత సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, శాసనసభ అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్ సమావేశాలు ఎక్కువ రోజులు నడిచే అవకాశాలున్నందున గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారమందించాలని కోరారు. సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని సూచించారు. సభలో సభ్యులు ప్రస్తావించిన అన్ని అంశాలకు సంబంధించిన సరైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సభకు సమర్పించే సమాధాన పత్రాలను ముందుగానే పంపితే వాటిని సభ్యులు చదువుకొని సభలో మాట్లాడడానికి, చర్చించడానికి అవకాశం ఉంటుందని సూచించారు. సమాచారాన్ని తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ బాషలలో ముద్రించి సభ్యులకు ముందస్తుగా అందించాలని ఆదేశించారు. ఒక శాఖపై చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత అధికారులు అందుబాటులో ఉండాలనీ, మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశాలు సజావుగా సాగేందుకు సభ లోపలితో పాటుగా, పరిసరాల్లో కూడా శాంతియుత వాతావరణం ఉండేలా చూడాలని పోలీసు



అధికారులకు సూచించారు. సభా సమయంలో ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని అడ్డుకోవాలనీ, ఇంటెలిజెన్స్ వ్యవస్థ సమర్ధవంతంగా, చురుకుగా పనిచేయాలని ఆదేశించారు. సభకు సభ్యులు చేరుకోవడానికి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రహదారులపై అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సమావేశాల జయప్రదానికి అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలన్నారు. అధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు క్రమం తప్పకుండా హాజరుకావాలని సూచించారు. నోడల్ అధికారులను, లైజనింగ్ ఆఫీసర్లను నియమించాలని కోరారు. అసెంబ్లీ సమావేశాలు జరిగే సమయంలో చాలా సంఘాలు చలో అసెంబ్లీ కార్యక్రమాలకు పిలుపునిచ్చే అవకాశమున్నందున పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అసెంబ్లీ చుట్టూ మూడంచెల భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. అలాగే వీఐపీల నివాసాలు, అసెంబ్లీకి వచ్చే రూట్‌లలో కూడా భద్రతను ఏర్పాటు చేయాలని సూచించారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీనిచ్చారు. పెండింగ్ లో ఉన్న ప్రశ్నలకు జవాబులను త్వరగా అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి శాఖ తరపున ఒక నోడల్ అధికారిని నియమిస్తామనీ, తద్వారా అనుసంధానానికి సులభమవుతుందని చెప్పారు.

# ప్రణయ్ హత్య కేసు..నిందితుడికి ఉరిశిక్ష

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2గా ఉన్న నిందితుడు సుభాష్‌శర్మకు ఉరిశిక్ష విధిస్తూ నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. మిగిలిన నిందితులకు జీవితఖైదు విధించింది. తన కుమార్తెను కులాంతర వివాహం చేసుకున్నాడనే నెపంతో మిర్యాలగూడ పట్టణానికి చెందిన మారుతీరావు 2018 సెప్టెంబర్ 14న సుపారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను హత్య చేయించాడు. కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీస్ యంత్రాంగం.. విచారణ పూర్తి చేపట్టి ఎనిమిది మందిని




నిందితులుగా 2019లో ఛార్జిషీటు దాఖలు చేశారు. సుమారు ఐదేళ్ల పైగా కోర్టులో విచారణ సాగగా.. ఇటీవలే వాదనలు ముగిశాయి. తాజాగా నల్గొండ కోర్టు తుది తీర్పు వెలువరించింది.

# కష్టానికి ఫలితమే ఈ తీర్పు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:. పోలీసుల కష్టానికి ఫలితంగా నిందితులకు శిక్షపడిందని, ఆలస్యమైనా బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని.. తాజాగా మిర్యాలగూడ ప్రణయ్ కేసులో తీర్పే ఇందుకు నిదర్శనమని హైడ్రా కమిషనర్ ఐజీ ఏవీ రంగనాథ్ తెలిపారు. సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో నల్లగొండ కోర్టు వెలువరించిన తీర్పుపై ఆయన స్పందించారు. ప్రణయ్ హత్య జరిగిన సమయంలో ఆ జిల్లా ఎస్పీగా రంగనాథ్ పనిచేశారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తప్పు చేసిన వారు తప్పించుకోవచ్చు అనుకుంటారుగానీ, వారికి ఎప్పటికైనా తప్పకుండా శిక్షపడుతుందన్నారు. కేసుల విచారణలో పోలీసులు అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగిస్తున్నారని, నేరస్థులు తప్పించుకోకుండా అన్ని కోణాల్లో దర్యాప్తు సాగుతుందని అన్నారు. దాదాపు ఆరేండ్ల తర్వాత ఈ కేసు సుదీర్ఘమైన ట్రయల్ అయిన తర్వాత నేరస్థులకు శిక్షపడిందని తెలిపారు. ఈ కేసులో ఆలస్యంగా తీర్పు వచ్చేందుకు కొన్ని టెక్నికల్ రీజన్‌లు కూడా ఉన్నాయన్నారు. 2019లో చార్జ్‌షీట్ వేస్తే 2021 డిసెంబర్ వరకు తాను అక్కడే ఉన్నానని, అయితే కొందరు ఆలస్యం చేయడానికి ప్రయత్నించారన్నారు. అమృత తండ్రి మారుతిరావు డబ్బు, పలుకుబడి ఉన్న వ్యక్తి అని, ప్రతి దాన్నీ మేనేజ్ చేయడానికి




ప్రయత్నిస్తారని తెలుసుకునే కేసు దర్యాప్తులో అన్ని జాగ్రత్తలూ తీసుకున్నామని తెలిపారు. ఇందులో ముద్దాయిలుగా ఉన్నవారు మామూలు వ్యక్తులు కాదని, ఐఎస్ఐ బ్యాక్ గ్రౌండ్ ఉన్న వాళ్లని, గుజరాత్, అహ్మదాబాద్‌లో ఓ వ్యక్తిని చంపిన దాంట్లో ఉన్నారని చెప్పారు. ఒక పథకం ప్రకారమే హత్య జరిగిందన్నారు. బీహార్ నుంచి వచ్చి ఇక్కడ రోడ్డుపై నరికారని, వారి మొహం కూడా గుర్తుపట్టలేదని, వెనుక వైపు నుంచి నరికిన వీడియోను చూశామన్నారు. మారుతిరా వు తనకు ఏం తెలియదని, తాను హైదరాబాద్‌లో ఉన్నానని ఎంతో అమాయకంగా చెప్పారన్నారు. కానీ, మంచివాడిగా నటిస్తూ ఈ దారుణానికి ఒడిగట్టాడన్నారు. అప్పటి డీజీపీ ఎం.మహేందర్ రెడ్డి కేసును ప్రత్యేకంగా పరిశీలించారన్నారు. ఐజీ స్టిఫెన్ రవీంద్ర గైడ్‌లైన్స్ ఇచ్చేవారన్నారు. అప్పటి మిర్యాలగూడ డీఎస్పీ, ఇన్‌స్పెక్టర్‌తోపాటు టాస్క్‌ఫోర్స్, సివిల్ పోలీసులు రాత్రింబవళ్లుసాక్ష్యాలను సేకరించడం లో ఎంతో కృషి చేశారన్నారు. టీం వర్క్, పట్టుదలతోపాటు సాక్షులు సహకరించడంతో నిందితులకు శిక్షపడిందని అభిప్రాయపడ్డారు. ఈ కేసు దేశంలోనే కాదు అంతర్జాతీయంగాను సంచలనం రేపిందన్నారు. నిందితులకు శిక్ష పడేవిధంగా అన్ని సాక్ష్యాలూ సేకరించినవారితో పాటు కీలకం గా వ్యవహరించిన అధికారులకు, సాక్షులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

మెచ్యూర్‌గా ఆలోచించాలి..

యువకులు లైఫ్‌లో మెచ్యూర్‌గా ఆలోచన చేయాలని, ఒక డిసిషన్ తీసుకునే ముందు లైఫ్‌లో స్థిరపడాలని, ఆ తర్వాత మంచి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఏ విషయమైనా ఇంట్లో వారికి చెప్పాలన్నారు. ఈ కేసులో అమృత తండ్రిని కోల్పోయిందని, బాలస్వామి కొడుకుని కోల్పోయాడని గుర్తు చేశారు. నేరస్థులు చేసే తప్పు వల్ల వారి కుటుంబాలూ బాధపడతాయన్నారు. ఈ కేసు వల్ల సమాజం సైతం కొన్ని అంశాలను నేర్చుకోవచ్చన్నారు.

# గ్రూప్-1 ఫలితాలు విడుదల

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో 563 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన మెయిన్స్ పరీక్ష ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) సోమవారం విడుదల చేసింది. ఈ పరీక్షలో అభ్యర్థులు పొందిన ప్రొవిజినల్ మార్కుల వివరాలను వెల్లడించింది. అభ్యర్థులు పొందిన మార్కుల వివరాలను టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ప్రకటించింది. సోమవారం టీజీపీఎస్సీ పాలకమండలి సమావేశాన్ని చైర్మెన్ బుర్రా వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజీపీఎస్సీ సభ్యులు అమీర్ ఉల్లాఖాన్, నర్రి యాదయ్య, యరబాది రామ్మోహన్‌రావు, పాల్వాయి రజినికుమారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ ఒక ప్రకటన విడుదల చేశారు. గతేడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వహించామని తెలిపారు. గ్రూప్-1 మెయిన్స్‌కు రాష్ట్రవ్యాప్తంగా 31,403 మంది అభ్యర్థులు ఎంపికైతే వారిలో 21,093 మంది మెయిన్స్‌కు హాజరయ్యారని పేర్కొన్నారు. టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు టీజీపీఎస్సీ ఐడీ, మెయిన్స్ హాల్‌టికెట్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలతోపాటు క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేసి పేపర్ల వారీగా అభ్యర్థులు మార్కులను తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ మార్కులను ఈనెల 16న సాయంత్రం ఐదు గంటల వరకు అంటే వారం రోజులపాటు డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశముందని వివరించారు. అభ్యర్థులు మెయిన్స్‌లో సాధించిన మార్కుల షీట్లను డౌన్‌లోడ్ చేసుకుని గ్రూప్-1 నియామక ప్రక్రియ పూర్తయ్యే వరకు దాచి ఉంచుకోవాలని సూచిం చారు. అభ్యర్థులు తమ మార్కుల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకునేందుకు 15 రోజులపాటు అవకాశం కల్పించామని తెలిపారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో ఈనెల 24వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు ఒక్కో పేపర్‌కు రూ.వెయ్యి చొప్పున చెల్లించాలని కోరారు. రీకౌంటింగ్‌కు కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. తిరస్కరించిన, అర్హత లేని అభ్యర్థుల మార్కులను అందుబాటులో ఉంచలేదని



వివరించారు. వారి పేపర్లను రీవాల్యుయేషన్ చేయబోమని తెలిపారు. రీకౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యాక అభ్యర్థులందరి మార్కులను కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. ఆ తర్వాత తుది జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్‌ఎల్)ను విడుదల చేస్తామని తెలిపారు. దాని ఆధారంగా ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను చేపడతామని పేర్కొ న్నారు. నోటిఫికేషన్‌లో సూచించినట్టుగా అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువ పత్రాలు, ఇతర అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచిం చారు. తుది జీఆర్‌ఎల్‌కు ఎంపికైన అభ్యర్థు లకు వ్యక్తిగతంగా, టీజీపీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా ధ్రువపత్రాల పరిశీలనకు సంబంధించిన సమాచారాన్ని అందిస్తామని వివరించారు. హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్-1 మెయిన్స్‌లో సాధించిన మార్కులను వెల్లడించబోమని తెలిపారు.

# అమృత్ తెలంగాణ శీర్షిక ప్రకటనకు స్పందన

కత్తిగామ మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు, ఆమరణ నిరాహార దీక్ష నిమ్మరసం ఇచ్చి విరమింపజేసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకరయ్య, డి ఈ రాజేందర్...
మద్దతు తెలిపిన సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి.............





నిమ్మరసమిచ్చి దీక్ష విరమణ చేయించిన నిర్మల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకరయ్య,

నిర్మల్ జిల్లా బైంసా మార్చు 10 అమృత్ తెలంగాణ బైంసా పట్టణం నుండి కత్తిగాం మీదుగా కామోల్ వరకు తార్ రోడ్డు వేయాలని ఆమరణ నిరాహార దీక్ష చేసిన కత్తిగాం మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు, దీక్షకు జిల్లాస్థాయి ఇంజనీర్ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకరయ్య, డి ఈ రాజేందర్, రెండవ రోజున వచ్చి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేసి, త్వరలోనే తప్పకుండా ప్రయాణికుల సౌకర్యార్థం కోసం తారు రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు కు మద్దతుగా నిలిచిన SJWHRC ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరికి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనసేన పార్టీఉపాధ్యక్షుడు సుంకేట మహేష్ కు, పలు సంఘాలకు, గ్రామస్తులు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ ప్రశ్న పత్రంలో గందరగోళం

ఆందోళనలో విద్యార్థులు తల్లిదండ్రులు: ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలి......


7. Read the Pi-diagram below and answer ANY FOUR questions given after it. 4×1=4

The performance of undergraduate students in the final year examination in presented in the form of a pie chart. Study it and answer the questions that follow.

PERFORMANCE OF STUDENTS

12% 19% 38% 31%

Distinction
Merit
Pass
Fail

(i) How many segments are given in the pie chart?
(ii) What percentage of students just passed as shown in the chart?
(iii) What percentage of students got merit?
(iv) What is the total pass percentage of students?
(v) What percentage of students got distinction?
(vi) What is the combined percentage of students who just passed and who got merit?

ముద్రణ సరిగా లేని ప్రశ్న పత్రం

నిర్మల్ జిల్లా మార్చ్ 10 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో ఈ రోజు జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీషు ప్రశ్నపత్రంలో సెక్షన్ బి నందుగల 7వ ప్రశ్న నాలుగు మార్కులకు సంబంధించి సరిగా ముద్రణ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అన్యాయంగా విద్యార్థులు నాలుగు మార్కులు కోల్పోవలసి వస్తుందని, కాబట్టి తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఇట్టి విషయాన్ని గమనించి నాలుగు మార్కులు విద్యార్థులకు యాడ్ చేయవలసిందిగా తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ జ్ఞాన దీక్షను జయప్రదం చేయండి.

కుంటోల్ల వెంకటస్వామి నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షులు.



కొవత్తులతో బుద్ధునికి హారతి ఇచ్చిన అంబేద్కర్ సంఘం నాయకులు

నిర్మల్ జిల్లా మార్చి 10 ( అమృత్ తెలంగాణ ) నిర్మల్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జ్ఞాన దీక్ష బాబాసాహెబ్ వారసులకు జై భీమ్ నమోబుద్ధాయ . ఎప్పటి లాగే ఈ సంవత్సరం కూడా మన పవిత్ర మాసం అయిన మార్చ్ 15 మాన్య శ్రీ కాన్షీరామ్ జయంతి నుండి ఎప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు . నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ బుద్ధ విహార్ లో ప్రతి సంవత్సరం నిర్వహించే డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞాన దీక్ష ఈ నెల 15 నుండి ప్రారంభమవుతుంది. ఈ నెల రోజుల పాటు మాంసం , మత్తు పదార్థాలకు దూరంగా ఉంటు పంచశీలాలు పాటిస్తూ , ప్రతి రోజు ఉ ధయం 5 గంటలకు లేచి వ్యయామం ,స్నానం చేసి మహనీయుల చిత్రపటాలకు పూలు సమర్పించి .పుస్తక పఠనం చేసి (మన మహనీయుల జీవిత చరిత్ర లు ). మూడు పూట లు తింటు మన రోజు వారి కార్యక్రమాలు చేసుకొని . సాయంకాలం మన వారందరు బుద్ధ విహార్ లో సమూహంగా కలిసి మనం రోజు చదివిన పుస్తకాల సారాంశాన్ని చర్చించి జ్ఞానాన్ని పంచుకోవడమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్ఞాన దీక్ష . కావున మార్చ్ 15 వ రోజు దీక్ష స్వీకరణ ఉంటుంది . కావున స్వీకరించే వారు మీ పేర్లు నమోదు చేసుకో గలరని తెలియజేశారు . దీక్ష స్వీకరించు వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ లకు మీ పేరు గ్రామం సెల్ ఫోన్ నెంబర్ పంప గలర నీ. జై భీమ్ నమోబుద్ధాయ లతో కుంటోల్ల వెంకటస్వామి 9948106696, నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షులు, మధుకర్ మునేశ్వర్ ప్రధాన కార్యదర్శి 9963043490, కొంతం మురళీధర్ భారతీయ బౌద్ధ మహాసభ నిర్మల్ జిల్లా అధ్యక్షులు 9963271008, బత్తుల రంజిత్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు 9392599117, లు ఒక సంయుక్త పత్రిక ప్రకటన లో తెలిపారు.

## కేజీబీవి ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్.


నిర్మల్ జిల్లా నర్సాపూర్ మార్చ్ 10 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని కేజీబీవి (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం) లో ఆకస్మిక తనిఖీ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్. అనంతరం ఎమ్మెల్యేలు పాఠశాలలోని సౌకర్యాలను, ఇబ్బందులను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని సూచిస్తూ, ఏటువంటి ఇబ్బందులు ఉన్నా తమ ధృషికి తీసుకురావాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణను మొత్తం సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షులు



కేజీబీవీ విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యేలు

నరేందర్, నాయకులు సవీన్, దత్తురాం, సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, రాజేందర్, రాజు, గంగారాం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి



స్వామివారి ఆశీస్సులను తీసుకుంటున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ పక్కన ఆదిత్య కండెష్కర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రతి ఒక్కరు సహకారాలు అందించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అదిలాబాద్ సాత్నాల మండలం లోని రామాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్,ఆదిత్య కండెష్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గం లో పాయల్ శంకర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 18 రామాలయ నిర్మాణాలు జరిగాయని పేర్కొన్నారు. ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు. ఆలయాల నిర్మాణంతో గ్రామాలలో పండగ వాతావరణంతోపాటు ఆధ్యాత్మికత మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. బిజెపి నాయకులు మహేష్. సంతోష్ రత్నాకర్ రెడ్డి. ఆదిత్య సురేష్ సుభాష్ వసంత్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు.



ప్రజా ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ జి జానకి షర్మిల

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి: నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఐపీఎస్. ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సంబంధిత ఇన్స్పెక్టర్ మరియు ఎస్ఐ లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు. ప్రజలకు శాంతి భద్రతలకు సంబంధించి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

27 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు..... విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి మెమొంటోలు అందజేశారు.....



పూర్వ విద్యార్థుల గ్రూప్ ఫోటో

నిర్మల్ జిల్ల నర్సాపూర్ జి అమృత్ తెలంగాన ( జి):నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1997-98 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు 27 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి మెమొంటోలు అందజేశారు. రోజంతా సందడిగా గడిపి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు చిన్నారెడ్డి, ఉపాధ్యాయులు భోజారెడ్డి, శ్రీధర్ రెడ్డి, మురళీధర్, నర్సయ్య, సుధీర్, రమేష్, లింగన్న, ఇస్రార్ అహమ్మద్, సిరాజుద్దీన్, జనార్ధన్ రెడ్డి, చంద్రా గౌడ్, విఠల్ రెడ్డి , విజయ్ భాస్కర్ రెడ్డి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్. చిన్నారెడ్డి పూర్వ విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతున్న దృశ్యం

## రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ పట్టణంలోని టీచర్స్ కాలనీ పలు వార్డుల్లో జరుగుతున్న రోడ్డు పనులను సోమవారం ఎమ్మెల్యే పాయల శంకర్ పరిశీలించారు టీచర్స్ కాలనీలో జరుగుతున్న రోడ్డు పనుల నాణ్యత గురించి వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు రోడ్డు పనులు సరిగా జరిగేలా చూసుకోవాలని ఏమైనా ఫిర్యాదులు ఉంటే తనకు నేరుగా తెలియజేయాలని ఆయన అన్నారు రోడ్డు పనులు నాణ్యతగా చేయాలని గుత్తేదారులకు సూచించారు

## ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకురావాలి..

బజార్ హత్నూర్ :అమృత్ తెలంగాణ: ఎస్సీ వర్గీకరణ అమల్లోకి తేకుండానే ఉద్యోగ నియామకాలు చేయవద్దని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. ఆదివారం మండలంలోని దేగామ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోధుమలే అనిల్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత రాకముందే గ్రూప్ -1, గ్రూప్ -2, గ్రూప్ -3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మొదలగు ఉద్యోగ ఫలితాలు విడుదల చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయమైన చర్య అని, దీని ద్వారా మాదిగలు, ఉప కులాలకు అలాగే ఎస్సీ వర్గీకరణ కోరుతున్న అన్ని కులాలకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు ఉద్యోగ నియామకాలు చేపట్టమని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగ నియామకాలకు సిద్ధపడడం చేపట్టడం దారుణం అని, ఉద్యోగ నియామకాల ఫలితాలు వెంటనే నిలిపివేయాలని, ఎస్సీ




వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తరువాతనే అన్ని రకాల ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజల సంక్షేమం కోసం పని చేస్తా: ఏలేటి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

సారంగాపూర్ :అమృత్ తెలంగాణ: ప్రజల సంక్షేమం కోసమే ఎల్లపుడూ పనిచేస్తానని ఏలేటి మహేష్ రెడ్డి అన్నారు సోమరం మండలానికి చెందిన 107 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి - షాదీ ముభారక్ చెక్కులను అందజేసారు.అనంతరం మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం మండలకేంద్రంలో బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన పోచమ్మ పెంట్ షాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తహశీల్దార్ శ్రీదేవి,ఎంపిడివో లక్ష్మీ కాంతారావు, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్,



మండల అధ్యక్షులు కాల్వ నరేష్, నాయకులు రామ్ శంకర్ రెడ్డి, సాయబ్ రావు, చంద్ర ప్రకాష్ గౌడ్, చెన్నా రాజేశ్వర్, సామల వీరయ్య,రాజు రెడ్డి,తిరుమల చారి, విజయ్,చిన్నయ్య, ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అఖిల్ మహాజన్ ఐపిఎస్.

**నూతన ఆలోచనలు, నూతన విధానాలతో జిల్లా పోలీసుల కార్యాచరణ.**
**నూతన పద్ధతులతో పోలీసులను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి.**
**సరిహద్దు నందు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా మరింత కట్టుదిట్టం.**
**శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి.**
**సంఘవిద్రోహశక్తుల కట్టడి నూతన ఎస్పీకి జిల్లా పోలీసు అధికారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి ఆహ్వానం.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు ఆదిలాబాద్ జిల్లాకు నూతనంగా విచ్చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బాధ్యతలను స్వీకరించడం జరిగింది. మొదటగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, ప్రస్తుత కరీంనగర్ సిపి గౌస్ ఆలం వద్ద నుండి ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఉన్నందున సరిహద్దు పై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా క్రిమినల్ యాక్టివిటీస్ లేకుండా నేరాలను నియంత్రించడం, శాంతి భద్రతల పరిరక్షణ ప్రధాన ధ్యేయం అని తెలిపారు. జిల్లాలో గంజాయి మరియు మాదకద్రవ్యాల పై ప్రత్యేక దృష్టి సారించి గంజాయి పండించడం వాడకం లాంటి వాటిని మరింత పటిష్టంగా నియంత్రిష్టమైన తెలిపారు. రౌడీలు గ్యాంగ్స్టర్లు లేకుండా హిస్టరీ షీట్లను ఏర్పాటు చేసి ప్రతిరోజు వారిని పర్యవేక్షిస్తూ నియంత్రిస్తామని తెలియజేశారు. పటంలోని ట్రాఫిక్ సమస్యపై మరియు జిల్లాలో ఎలాంటి సంఘవిద్రవశక్తుల సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తామని తెలియజేశారు. ప్రజలు పోలీసులు మీడియా మిత్రులు అందరూ కలిసికట్టుగా ఆదిలాబాద్ జిల్లా ఉన్నత స్థానానికి ఎదిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, హసీబుల్లా, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది తదితరులు జిల్లా ఎస్పీకి ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు.



**పోలీసుల నుండి గౌరవ వందనం తీసుకుంటున్న నూతన ఎస్పీ అఖిల్ మహాజన్**

# నిర్మల్ స్పోర్ట్ అకాడమిని సందర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని సన్మానిస్తున్న దృశ్యం**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక కొండాపూర్ బైపాస్ వద్ద ఉన్న నిర్మల్ స్పోర్ట్స్ ఆకాడమిని బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ సందర్శించి కాసేపు బ్యాట్మెంటెన్ (షటిల్) మరియూ క్రికెట్ ఆడారు అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ మంచి ఆహ్లదకరమైన వాతావరణంలో నిర్మించి అన్ని పనులు ముగించుకుని కాస్తంత టైం కేటాయించి మనసు ప్రశాంత కోసం మంచి సౌకర్యవంతంగా నిర్మించినందుకు నిర్మల్ స్పోర్ట్స్ అకాడమి వారిని అభినందించారు వీరితో పాటు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు

# కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమములో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్‌రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నూతన మండలం సాత్నాల మరియు రామాయి గ్రామంలో లినూతనంగా నిర్వహించిన కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్టపన హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి మూడు రోజులుగా కొనసాగుతున్న పూజది కార్యక్రమాల్లో భాగంగా నేడు వేద పండితుల మంత్రోచ్చారణాల నడుమ విగ్రహ ప్రతిష్ట గావించారు. కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పూజరులు తీర్థ ప్రసాదలని అందజేయడం జరిగింది. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. అటు ఆదిలాబాద్ పట్టణంలోని కైలాస్ నగర్ లోని పెద్ద పొచమ్మ ఆలయంలో నిర్వహించిన కలిశ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పూజరులు తీర్థ ప్రసాదలని అందజేయడం జరిగింది. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్, వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, గోవర్ధన రెడ్డి,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి స్వాగతం పలుకుతున్న అదిలాబాద్ పట్టణంకైలాస్ నగర్ లో పెద్ద పోచమ్మ కమిటీ సభ్యులు**



**స్వామి వారికి నమస్కారం చేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

# మరోసారి తల్లి ప్రేమను చాటుకున్న కాంగ్రెస్ పార్టీ



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి కచ్చితంగా ప్రతిఫలం ఉంటుంది,నిదర్శనం ఇదే, బంజారా ముద్దుబిడ్డ శ్రీ,ఖే తావత్ శంకర్ నాయక్ గారిని గుర్తించి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ప్రకటించడం జరిగింది...శ్రీ,ఖేతావత్ శంకర్ నాయక్,DCC,జిల్లా అధ్యక్షులు,గారు,ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శిక్షణ శిబిరం సందర్బంగా నాగార్జునసాగర్ లో మీరు మాతో వారంరోజులు గడిపిన ఆరోజులు మాకు అలాగే గుర్తుండి పోతాయి... శ్రఖేతావత్ శంకర్ నాయక్ MLC,అద్దంకి దయాకర్,MLC విజయశాంతి,MLC. బి గోవింద్ నాయక్ సంతోషం వ్యక్తం చేశారు

## జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బాలశక్తి కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుంfromదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో బాలశక్తి కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన స్మార్ట్ విజన్ కంటి హాస్పిటల్ డాక్టర్ జి హర్షవర్ధన్ రెడ్డి అందించిన వాహనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహోన్నతమైన బాలశక్తి కార్యక్రమానికి ఈ వాహనం, విద్యార్థుల సంక్షేమానికి, ఆరోగ్య సంరక్షణకు, విద్యా ప్రోత్సాహానికి మరింత తోడ్పాటుగా నిలుస్తుందనే నమ్మకం ఉందని అన్నారు. ఈ సేవా కార్యక్రమానికి తగిన విధంగా సహకారం అందించిన దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాహనాన్ని సమర్థవంతంగా వినియోగించి, విద్యార్థులకు విద్యా, వైద్యం, ఆర్థిక అక్షరాస్యత వంటి మెరుగైన నైపుణ్యాలు, అవకాశాలు, శిక్షణలు, అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ పి. రామారావు, డిఎం అండ్ ఎచ్ ఓ డా. రాజేందర్, డిఆర్ డిఓ విజయలక్ష్మి, విద్యా, వైద్య శాఖ అధికారులు, ఎంఈ ఓలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రాలలో స్టేడియంలో ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో ప్రస్తావించానని ఎమ్మెల్యే పాయల్ శంకర్




**రిబ్బన్ కట్ చేస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్ పక్కన ఆదిత్య ఖండిష్కర్**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బేల మండలం కొబ్బయి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం సరదాగా క్రికెట్ ఆడి ఉత్సాపరిచారు. ఎందరో యువకులు క్రీడల పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ సౌకర్యాలు లేకపోవడంతో అవకాశాలను కోల్పోతున్నారు అన్నారు. క్రీడల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రానికి పేరు తీసుకువచ్చిన క్రీడాకారులలో గ్రామీణ క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలోఆదిత్య కండేష్కర్పాల్గొనానరు మరియు బేల మండల నాయకులు దత్త మురలీధర్ గణేష్ నవీన్ రాకేష్ రత్నాకర్ రెడ్డి సందీప్ తదితరులు పాల్గొన్నారు



# యాసంగి పంటలకు సాగునీటిని సమర్థవంతంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు.







అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ సోమవారం సాయంత్రం హైదరాబాదు నుండి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా పై వ్యవసాయ, నీటిపారుదల శాఖల మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తం కుమార్ రెడ్డిల తో కలిసి సీఎస్ జిల్లా కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వేసవిలో పంటలకు సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. నీటి వనరులను సమర్థంగా వినియోగించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటిని సమయానికి అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, ప్రాజెక్టుల నీటి నిల్వలు, కాలువల ద్వారా నీటి విడుదల, రిజర్వాయర్ల పరిస్థితి, తదితర అంశాలపై జిల్లాల వారీగా అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఏఎస్పి ఉపేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఎస్ ఈ రవీందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ సోమవారం డిల్లీ నుంచి DAPRG అదనపు కార్యదర్శులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా బ్లాక్ లో అమలు చేసిన చర్యలు , ముఖ్య విజయాలను ప్రతి అంశాన్ని స్క్రీనింగ్ కమిటీకి సమర్పించారు.అదిలాబాద్ జిల్లా నార్నూర్ బ్లాక్ ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ (ABP) కేటగిరీలో ప్రధానమంత్రి ప్రశస్తి అవార్డులు - 2024 రెండో రౌండ్‌కు ఎంపికైన సందర్భంగా సోమవారం ఢిల్లీ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ NIC nundi జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని బ్లాక్‌లో అమలు చేసిన ముఖ్యమైన కార్యక్రమాలు ముఖ్య విజయాలను ప్యానెల్‌కు సమర్పించారు. దేశవ్యాప్తంగా 500 బ్లాక్స్ లోంచి కేవలం 30 టాప్ బ్లాక్స్ మాత్రమే ఎంపికయ్యాయని అందులో అదిలాబాద్ జిల్లా నార్నూర్ బ్లాక్ ఎంపిక కావడం జరిగిందని ఆన్నారు





**జిల్లా పాలనాధికారి రాజర్షి షా ను సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్**

# ఆరోగ్యంపై మహిళలందరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి, అలాగే వారి సంక్షేమాన్ని మెరుగుపరచడానికి వైద్య శిబిరం ఎంతో సహాయపడుతుందని కలెక్టర్ అన్నారు. బీపీ, కంటి, రక్తపరీక్షలు, వైద్య సేవలు అందించడం మహిళా ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణలో కీలకమైనవని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మహిళల సాధారణ ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన చికిత్సలను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వైద్యులు కలెక్టర్ కు బిపి, రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ మహిళా శక్తి క్యాంటీన్లో వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టి స్టాల్ కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు అశోక్ కుమార్, శంకరయ్య, డి పి ఆర్ ఓ విష్ణువర్ధన్, డిసిఎస్ ఓ డా. బి సురేష్, ఏవో సూర్యారావు, అధికారులు, సిబ్బంది తదితరులు.

# ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశించారు.





ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరిస్తున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ఆమె పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, భూ సంబంధిత, అటవీ, వ్యవసాయం, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్, రేషన్ కార్డులు వంటి దరఖాస్తులను పరిష్కరించాలని ప్రజలు అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





అమలాపురం.అమృత్ తెలంగాణ:: మార్చి 10:సమాజంలో మహిళలు ఉన్నత స్థానంలో ఉన్నారని, సృష్టి మనుగడకు కారణమైన మహిళ మహిళా శక్తితో ఆత్మవిశ్వాసంతో ఓర్పుతో నేర్పుతో సమాజానికి ఉపయోగపడాలని ,మహిళలు ఎటువంటి కిష్ట సమయంలోనైనా ఇంటిని సమాజాన్ని ముందుకు నడిపించగల సత్తా కలిగి ఉన్నారని అమలాపురం ఏరియా ఆసుపత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ అనూష అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమలాపురం లో ఈదరపల్లి లో గల జన కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన మహిళ సదస్సులో డాక్టర్ అనూష ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ జి. కవిత మాట్లాడుతూ సమాజంలో మహిళను గౌరవించే సంప్రదాయం మన ఇంటి నుండి ప్రారంభం కావాలని మహిళలు ఉన్నతమైన వ్యక్తిత్వంతో పాటు ఆత్మవిశ్వాసం ఆత్మాభిమానం కలిగి ఉండి సమాజాన్ని మంచి మార్గంలో నడిపించాలని ఆమె కోరారు. మహిళా సదస్సుకు జన కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రోగ్రాం మేనేజర్ జి. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముమ్మిడివరం మదర్ థెరీసా మహిళా వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షురాలు మెండి కమల ఆధ్వర్యంలో 20 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం మెండి కమలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ మహిళల్లో చైతన్య తీసుకురావడానికి సేవా భావాన్ని పెంచడానికి ప్రతినెలాసేవా కార్యక్రమాలు నడక పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.మండల లీడర్ సెల్ అధారిటీ ప్యానెల్ అడ్వకేట్ కే .శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా శక్తి సమాజానికి ఉపయోగపడాలని కోరారు.

# సత్య ప్రతాప్ కు పీహెచ్ డి డాక్టరేట్





అమలాపురంఅమృత్ తెలంగాణ:మార్చి 10 “.:డా.గుడాల సత్య ప్రతాప్ పునరుత్పాదక ఇంధనం మరియు కృత్రిమ మేధస్సు రంగంలో చేసిన విశేష కృషికి గాను మలేషియాలోని లింకన్ విశ్వవిద్యాలయం నుండి ఇంజనీరింగ్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ యొక్క ప్రతిష్టాత్మక డిగ్రీని ప్రదానం చేశారు.”సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ,గ్రీన్ టెక్నాలజీస్‌తో రెన్యూవబుల్ ఎనర్జీ పవర్ సిస్టమ్స్ డిజైన్,అనాలిసిస్” పేరుతో అతని సంచలనాత్మక పరిశోధన,ఆధారిత ఆప్టిమైజేషన్ మరియు గ్రీన్ టెక్నాలజీలను పునరుత్పాదక ఇంధన వ్యవస్థల్లోకి చేర్చడానికి వినూత్న పద్ధతులను అన్వేషిస్తుంది.డా.ప్రతాప్ యొక్క పని శక్తి ఉత్పాదనలో సామర్థ్యం, ??విశ్వసనీయత మరియు స్థిరత్వాన్ని పెంపొందించడం,ప్రపంచ శక్తి సవాళ్లను పరిష్కరించడంలో మరియు కార్బన్ పాద ముద్రలను తగ్గించడంలో సహాయం పడటం లక్ష్యంగా పెట్టుకుంది.అధునాతన గణన నమూనాలు మరియు నిజ-సమయ అనుకరణల ద్వారా, అతని పరిశోధన అల్గారిథమ్‌లు ఎలా చేయగలదో విలువైన అంతర్దృష్టులను అందిస్తుంది,శక్తి డిమాండ్‌లను అంచనా వేయడం,వనరుల వినియోగాన్ని అనుకూలపరచడం,గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపరచడం.అతని పరిశోధనలు సౌర మరియు గాలి వంటి పునరుత్పాదక ఇంధన వనరులను నిర్వహించే విధానంలో విప్లవాత్మక మార్పులు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి,ఇది తెలివిగా,మరింత అనుకూల శక్తి పరిష్కారాలకు మార్గం సుగమం చేస్తుందన్నారు,డాక్టర్ గుడాల సత్య ప్రతాప్ తన కృతజ్ఞతలు తెలుపుతూ”ఈ ప్రయాణం సవాలుతో కూడుకున్నది మరియు ప్రతిఫలదాయకం.నా పిహెచ్‌డి సాధనలో నాకు లభించిన తిరుగులేని మద్దతు, మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహాన్ని నేను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను.నా గైడ్‌లు,కైట్ గ్రూప్ సహోద్యోగులు,స్నేహితులు మరియు కుటుంబ సభ్యులకు నా పూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు.డా.ప్రతాప్ యొక్క విశేషమైన విజయం పునరుత్పాదక శక్తి యొక్క పెరుగుతున్న రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా సమర్థవంతమైన మరియు పర్యావరణ అనుకూల సాంకేతిక పురోగతిని సృష్టించడంలో కృత్రిమ మేధస్సు యొక్క పాత్రను బలపరుస్తుంది,ఐదేళ్లపాటు కఠినమైన పరిశోధనలు మరియు అకడమిక్ సాధన లకు అంకితం చేసిన తర్వాత,అకడమిక్ ఎక్సలెన్స్‌కి పరాకాష్ట అయిన ఇంజినీరింగ్‌లో పిహెచ్‌డి సాధించినందుకు,నేను థ్రిల్‌గా ఉన్నాను.ఈ అద్భుతమైన ప్రయాణం నాకు నైపుణ్యం, విజ్ఞానం, ఆవిష్కరణల పట్ల మక్కువతో సన్నద్ధ మయ్యిందని ప్రతాప్ తెలిపారు,కౌలాలంపూర్, మలేషియా,లింకన్ యూనివర్సిటీ కాలేజ్,మలేషియా, ప్రొఫెసర్ నార్మన్ మాడ్సెన్, ఛాన్సలర్,ప్రొఫెసర్ డాక్టర్ అమియా భౌమిక్, ప్రెసిడెంట్ మరియు వైస్ ఛాన్సలర్,డాటుక్ డాక్టర్ హజ్జా బీబీ ఫ్లోరిన అబ్దుల్లా,,ఛాన్సలర్ ప్రొఫెసర్ దివ్య మిధుం చక్రవర్తి,సెంటర్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ డైరెక్టర్,డా. మియాన్రథన్ జనరన్స్,ఏఐ కంప్యూటింగ్ మరియు మల్టీమీడియా.డా,సత్య ప్రతాప్ గుడాల,అతని అత్యుత్తమ విద్యా విషయక విజయాలకు గుర్తింపుగా డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని ప్రదానం చేసిందన్నారు.

# పూల్ సైడ్ స్వర్గం చూపిస్తున్ననటి



తెలుగులో వరుసగా యువహీరోల సరసన అవకాశాలు అందుకుంది ఉత్తరాది బ్యూటీ సోనారిక బదోరియా. తెలుగులో వరుసగా యువహీరోల సరసన అవకాశాలు అందుకుంది ఉత్తరాది బ్యూటీ సోనారిక బదోరియా. జాదుగాడు చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ, ఆ తర్వాత నాగశౌర్య సరసన నటించింది. బెల్లంకొండ స్పీడున్నోడు లోనూ సోనారికా నటించింది. ఈడోరకం ఆడోరకం లో మంచు హీరోతో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్ కి వెళ్లింది. ఇంద్రజిత్ అనే తమిళ చిత్రంలోనూ నాయికగా నటించింది. నిజానికి ఈ బ్యూటీ ఆరంభం టీవీ సీరియళ్లతో పాపులరైంది. హిందీలో హరహర మహదేవ్ సీరియల్ తో సోనారిక నటిగా మంచి పేరు తెచ్చుకుంది. ఇటీవల ఓటీటీలో అవకాశాలొస్తున్నాయని కథనాలొచ్చాయి. మరోవైపు సోనారిక సోషల్ మీడియాల్లోను స్పెషల్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా ఈ బ్యూటీ బికినీ ట్రీట్ యువతరంలో చర్చగా మారింది. అద్భుతమైన ఆనందాలతో పూల్ సైడ్ ప్యారడైజ్ అంటూ అందమైన బ్లూ స్విమ్ సూట్ ఫోటోగ్రాఫ్స్ ని షేర్ చేసింది. పూల్ లో ఈతకు వెళుతున్న ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి.. సోనారిక స్లైస్-ఆఫ్-లైఫ్ సిరీస నో కిడ్డింగ్ లో నటించిన సోనారిక కరణ్ (రజ్దాన్) సర్ చిత్రం హిందుత్వ%-%లో నటించింది. లక్నో బ్యూటీ సోనారికకు బిజినెస్ మేన్ వికాష్ పరషార్ తో ఇంతకుముందు నిశ్చితార్థమైంది. ఈ జంట ఫోటోలు కూడా అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. తొమ్మిదేళ్ల ప్రేమాయణం తర్వాత సోనారిక తన చిరకాల ప్రియుడు వికాస్ పరాశర్‌ను 2024 ఫిబ్రవరి 18న వివాహం చేసుకుంది. రణతంబోర్‌లోని నహర్‌గఢ్ ప్యాలెస్‌లో హిందూ సాంప్రదాయంలో ఈ జంట వివాహం జరిగింది. అందుకు సంబంధించిన ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి.

# విలన్లకే భయం పుట్టించే అర్జున్ సర్కార్ అర్జున్ సర్కార్

అనే పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా, నాని తన అగ్రెసివ్ యాటిట్యూడ్‌తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. నేచురల్ స్టార్ నాని ప్రతీ సినిమాతో కూడా డిఫరెంట్ కంటెంట్ తో సర్ ప్రైజ్ చేస్తున్నాడు. ఎలాంటి సినిమా చేసినా కూడా అందులో ఏదో ఒక కొత్త పాయింట్ ఉండాల్సిందే. అయితే ఈసారి హిట్ 3లో నాని ఎంచుకున్న పాత్ర ఊహాలకందని ఊచకోత తరహాలో ఉన్నట్లు అనిపిస్తోంది. అర్జున్ సర్కార్ అనే పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా, నాని తన అగ్రెసివ్ యాటిట్యూడ్‌తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. అతని లుక్, బాడీ లాంగ్వేజ్, ఎక్స్‌ప్రెషన్స్ మొత్తం కొత్తగా ఉన్నాయి. నేడు నాని పుట్టినరోజు సందర్భంగా రిలీజైన టీజర్‌లో నాని ఊచకోత అంటే ఏంటో చూపించాడు. కాశ్మీర్ బ్యాక్ డ్రాప్స్, టెర్రర్ అలాగే మర్డర్ మిస్టరీ లాంటి అంశాలు గట్టిగానే ఉన్నట్లు అర్థమవుతుంది. దర్శకుడు శైలేష్ కొలను ఈసారి హిట్ సిరీస్ ను యాక్షన్ బ్యాక్ డ్రాప్ గట్టిగానే ప్లాన్ చేసినట్లు అర్థమవుతుంది. ఇక అతని లాటికి దొరికితే విలన్స్ కు కష్టమే అన్నట్లు క్యారెక్టర్ ను హైలెట్ చేశారు. మొదటి సారి చూసిన వెంటనే, నాని స్క్రీన్ ప్రెజెన్స్ ఎంత పవర్‌ఫుల్‌గా ఉందో స్పష్టంగా తెలుస్తోంది. తెల్లటి సూట్, బ్లాక్ బో టై, చేతిలో రక్తం అంటిన కత్తి ఈ లుక్ చూసినవాళ్లలో వణుకు పుట్టించేలా ఉంది. నాని ఈ సినిమాలో విలన్లను తరిమికొట్టడమే కాదు, వాళ్లు అనుకున్నది కన్నా పదింతలు భయంకరంగా బదులిచ్చే పోలీస్‌గా మారాడు. టీజర్‌లో నాని వేసే ప్రతి స్టెప్, చూపించే ప్రతి ఎక్స్‌ప్రెషన్ ఒక రేంజ్‌లో ఉంది. ప్రత్యేకంగా ఫైట్ సీక్వెన్స్ అయితే ఈ సినిమాలో హైలైట్‌గా నిలిచేలా ఉంది. నాని ఈ రేంజ్‌లో యాక్షన్ చేయడం, విలన్లను చూస్తూ సరిగ్గా స్టైల్ ఇస్తూ దాడి చేయడం, టీజర్ మొత్తాన్ని హై ఓల్టేజ్ స్థాయిలో ఉంచింది. హిట్ 3 కేవలం ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ మాత్రమే కాదు, ఒక బ్రూటల్ యాక్షన్ మూవీ అని చెప్పకనే చెప్పింది. హిట్ ఫ్రాంచైజ్‌లో ఇదే మోస్ట్ వయలెంట్ చాప్టర్ అని టీజర్ ద్వారా స్పష్టమవుతోంది. దర్శకుడు శైలేష్ కొలను ఈసారి కథను మరింత హార్డ్ హిట్టింగ్‌గా తీసుకువచ్చినట్లు అర్థమవుతోంది. హిట్ 1, 2లతో పోలిస్తే, ఈ సినిమాలో యాక్షన్ కూడా డబుల్ అయింది. ఒక కేసును చేదించడంలో అర్జున్ సర్కార్ ఎంతవరకు వెళ్తాడో, ఎంత కఠినంగా వ్యవహరిస్తాడో టీజర్ చూపిస్తోంది. ఈ సినిమాను ప్రశాంతి త్రిపిర్నేని భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ప్రతి షాట్‌లోనూ గ్రాండ్‌నెస్ కనిపిస్తుంది. టీజర్‌లో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సినిమాటోగ్రఫీ అన్ని హై క్వాలిటీ టెక్నికల్ వర్క్‌ను ప్రతిబింబిస్తున్నాయి. నాని హిట్ 3లో అందించే థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ వేరే స్థాయిలో ఉంటుందని చెప్పవచ్చు. ఇక హిట్ 3 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. ఇక టీజర్ కంటే సినిమా ఇంకెంత వయలెంట్‌గా, థ్రిల్లింగ్‌గా ఉండబోతుందో చూడాలి.




# అనుపమ ఫ్యాన్స్ అప్సెట్ లో ఉన్నారెందుకు..?



మలయాళ భామ అనుపమ పరమేశ్వరన్ టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోవాల్సిన రేంజ్ ఉన్నా కూడా ఆమె ఆ రేంజ్ లో వెళ్లలేకపోయింది. మలయాళ భామ అనుపమ పరమేశ్వరన్ టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోవాల్సిన రేంజ్ ఉన్నా కూడా ఆమె ఆ రేంజ్ లో వెళ్లలేకపోయింది. చేస్తున్న సినిమాలు కూడా ఆమె స్థాయికి తగినవి కాదని కూడా ఆమె ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. అనుపమ కెరీర్ స్టార్టింగ్ లోనే మంచి సినిమాలు చేసింది. అంతేకాదు అప్పట్లో కాస్త బొద్దుగా కనిపించిన అమ్మడు ఆడియన్స్ ని ఆకట్టుకుంది. ఐతే స్లిమ్ గా అవ్వాలన్నది తన ఆలోచనో లేదా ఎవరైనా సలహా ఇచ్చారో కానీ అమ్మడు ఎప్పుడైతే స్లిమ్ గా మారిందో ఆమెకు ఛాన్స్ లు కూడా కరువయ్యాయి. ఆశించిన పాత్రలు రాక చేసేది ఏమి లేక వచ్చిన సినిమాలనే చేస్తుంది అనుపమ. తెలుగులో రవితేజ లాంటి స్టార్స్ తో ఛాన్స్ అందుకున్నా లక్ కలిసి రాలేదు. ఇక తమిళ్ లో అమ్మడు యువ హీరోల సరసన నటిస్తుంది. లేటెస్ట్ గా ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో నటించింది అనుపమ. అందులో అనుపమ ఫస్ట్ హాఫ్ వరకు హీరోయిన్ గా కనిపించినా సెకండ్ హాఫ్ అది సపోర్టింగ్ రోల్ లా అనిపిస్తుంది. అనుపమతో పాటు ఈ సినిమాలో నటించిన కయదు లోహర్ స్క్రీన్ ని ఎట్రాక్ట్ చేసింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఆ మూడు సినిమాలతో యష్ గేమ్ ఛేంజ్?



కేజీఎఫ్ ఫ్రాంచైజీ అపూర్వమైన విజయం యష్ కెరీర్‌ను మార్చడమే కాకుండా కన్నడ చిత్ర పరిశ్రమలోనే గర్వం, ఆశయాన్ని నింపింది. రొటీనిటీని బ్రేక్ చేయడమే హీరోయిజం ఈరోజుల్లో. అలాంటి రొటీనిటీని బ్రేక్ చేసాడు కాబట్టే ప్రభాస్ ని ప్రపంచం గుర్తుంచుకుంది. అతడిని పాన్ ఇండియన్ స్టార్ ని చేసి నెత్తిన పెట్టుకున్నారు జనం. కన్నడ ఇండస్ట్రీ నుంచి యష్ అలాంటి గుర్తింపు సంపాదించాడు. బాలీవుడ్ టాలీవుడ్ ఆధిపత్యాన్ని సవాల్ చేస్తూ కన్నడ ఇండస్ట్రీ నుంచి కేజీఎఫ్ 1, కేజీఎఫ్ 2 చిత్రాలు సాధించిన ఘనవిజయాలు సర్వత్రా ఆసక్తిని పెంచాయి. ఒకే ఒక్క కేజీఎఫ్ కన్నడ సినిమా గురించి జాతీయ స్థాయిలో చర్చించుకునేలా చేసింది. కేజీఎఫ్ ఫ్రాంచైజీ అపూర్వమైన విజయం యష్ కెరీర్‌ను మార్చడమే కాకుండా కన్నడ చిత్ర పరిశ్రమలోనే గర్వం, ఆశయాన్ని నింపింది. 2018లో ‘కేజీఎఫ్ : చాప్టర్ 1’ విడుదలైన తర్వాత యష్ పాన్-ఇండియా స్టార్ గా ఆవిర్భవించాడు. అతడు తన నటనతో అందరి మనసులు గెలుచుకున్నాడు. కన్నడ ఇండస్ట్రీకి అతి పెద్ద పాన్ ఇండియన్ ఆశా ద్వీపంగా కనిపించాడు. జాతీయ వేదికపై అంతగా గుర్తింపు లేని కన్నడ ఇండస్ట్రీకి రాకింగ్ స్టార్ యష్, ప్రశాంత్ నీల్ వల్ల గుర్తింపు వచ్చిందనడంలో సందేహం లేదు. ఈ కీర్తిని మరింత ఎత్తులకు చేర్చడానికి యష్ అవిశ్రాంతంగా శ్రమిస్తున్నాడు. కేజీఎఫ్ , కేజీఎఫ్ 2 తర్వాతా యష్ తెలివైన అడుగులు వేస్తున్నాడు. అతడు టాక్సిక్, రామాయణం లాంటి వైవిధ్యమైన సినిమాలను ఎంపిక చేసుకున్నాడు. కేజీఎఫ్ తో వచ్చిన సూపర్‌స్టార్‌డమ్ ను కిందికి లాక్కెళ్లే ప్రాజెక్టులను అతడు ఎంపిక చేయలేదని ఈ లైనప్ చెబుతోంది. అతడు నటిస్తున్న టాక్సిక్, రామాయణం ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ చిత్రాల జాబితాలో ఉన్నాయి. టాక్సిక్, రామాయణం తర్వాత కేజీఎఫ్ 3 కోసం ప్రణాళికలు రచిస్తున్నాడు. యష్ బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా కొత్త సినిమా అవకాశాలను కూడా అన్వేషిస్తున్నాడు. అతడి ఎంపికలు ప్రత్యేకమైనవి. భారతీయ సినిమా పరిధులను విస్తరింపజేసే ఆలోచనలు యష్ కు ఉన్నాయి. బాక్సాఫీస్ గణాంకాలకు మించి, అతని ప్రయాణం అభిరుచి, పట్టుదల గురించి ఇప్పుడు ప్రతి ఒక్కరూ చర్చిస్తున్నారు. యష్ భవిష్యత్ లో రాజమౌళి, లక్ష్మణ్ ఉటేకర్ (చావా, యూరి చిత్రాల దర్శకుడు) వంటి దర్శకులతో పని చేయాలని భావిస్తున్నట్టు తెలిసింది. సరిహద్దులు దాటి ప్రణాళికల్ని విస్తరించడం ఎలానో యష్‌కు తెలుసు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com